17వ
సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,24 ఫిబ్రవరి 2024
1

# జాతీయ స్థాయిలో గ్రాహం బెల్ అవార్డు పొందిన పావని

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ నుండి స్వీకరణ




**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:**మండల రాజకీయాల్లో మంచి గుర్తింపు సాధించి ప్రజల మన్ననలు పొందిన దివంగత నేత మాజీ జెడ్పిటిసి బుసన బోయిన సత్యనారాయణ కుమార్తె పావని ఉన్నత విద్యనభ్యసించి జాతీయస్థాయి పోటీల్లో నామినేషన్ పొందుపరిచి ప్రతిష్టాత్మకమైన గ్రాహం బెల్ అవార్డును కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ చేతుల మీదగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు ప్రశంసించారు. గ్రామస్తులు సైతం ఆమె అవార్డు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆధునిక సాంకేతికతను అనుసరించి సైన్స్ అండ్ టెక్నాలజీలో జరిగే విప్లవాత్మక మార్పులకు సంబంధించిన నూతన ఆవిష్కరణలకు సంబంధించి ఇటువంటి అవార్డులను 2010 సంవత్సరం నుంచి ప్రతి ఏడాది ప్రకటిస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో ఆమెకు ఈ అవార్డు లభించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.జాతీయ స్థాయిలో ఢిల్లీలో అవార్డు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పావని తెలిపారు.

# 28న జనసేన-తెలుగుదేశం పార్టీ బహిరంగ సభ

### ఏర్పాట్లు పరిశీలించిన జనసేన నాయకులు - చంద్రబాబు,పవన్ కళ్యాణ్ రాక
### - స్వలాభం కోసం రాష్ట్ర ఖజానాకు గండి కొట్టిన ముఖ్యమంత్రి జగన్
### జనసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ధ్వజం




**పెంటపాడు,మేజర్‌న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని పెంటపాడు మండలం పత్తిపాడు జాతీయ రహదారి వద్ద ఈనెల 28వ తేదీన జరగబోయే జనసేను తెలుగుదేశం పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా భారీ బహిరంగ సభ ఏర్పాట్లను శుక్రవారం జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పరిశీలించారు. రాష్ట్ర ప్రజలు వారి పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని జనసేన తెలుగుదేశం పార్టీ తో కలిసి ఈ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేసిన మనోహర్. సుమారు 22ఎకరాలలో6 లక్షల మందికి సౌకర్యవంతంగా ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ వేదిక రాష్ట్ర చరిత్రలోనే గుర్తుండి పోయేలా నిర్వహిస్తామని నాదెండ్ల మనోహర్ అన్నారు. రాబోయే రోజుల్లో అవినీతి వైసిపి పార్టీని రాష్ట్రం నుంచి తరిమికొట్టడానికి పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు కలిసి వ్యూహాత్మ రచన చేశారన్నారు.

ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయడంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆరితేరిందని, ఇటీవలకాలంలోకొనుగోలు చేసిన హెలికాప్టర్‌ల విషయంలో తేటతెల్లమయింది. నిన్న మొన్నటి వరకు డేరాలు చాటున తిరిగిన ముఖ్యమంత్రి ప్రభుత్వ ధనంతో రెండుహెలికాప్టర్లను కొనుగోలు చేసి ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. దేశంలో ఒక్క ప్రధానమంత్రికి మాత్రమేప్రభుత్వ నిధులతో హెలికాప్టర్ కొనుగోలు చేయడం అనేది ఉంటుంది. కానీ ఈ అధికార పార్టీ నేతల తీరు వారి అధినాయకుని తీరుపూర్తిగాదుష్ట పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. దీనికి సహకరించిన అధికారులను ప్రభుత్వాధినేతల పైన తప్పనిసరిగా చట్టపరమైనచర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరిం చారు. ఈనెల 28న జరగబోయే భారీ బహిరంగ సభకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ హాజరవుతారని,ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా వచ్చిసభనువిజయవంతంచేయాలనిఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాస్, చేగొండి సూర్యప్రకాశ్, కనకరాజు సూరి, కెకె,మహేందర్‌రెడ్డి,హరిప్రసాద్,విడవాడ రామచంద్ర రావు, రెడ్డి అప్పలనాయుడు, మేకా ఈశ్వరయ్య, చిర్రి బాలరాజు, డీవీవీ ప్రసాద్, పత్సమట్ల ధర్మరాజు, జుత్తిగ నాగరాజు, చనమల్ల చంద్రశేఖర్, కరాటం సాయి, ఇల్లా శ్రీనివాస్, చాగంటి మురళీకృష్ణ, నారా శేషు, వెంకటలక్ష్మి ఘంటసాల, కాట్నం విశాలి, తాడేపల్లిగూడెం జనసేన నాయకులు, జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.




# టిడిపి - జనసేన సమన్వయానికి ఆదిలోనే హంసపాదు

### నాదెండ్ల మనోహర్ పర్యటనలో తెలుగుదేశం నేతలెక్కడ?
### ముఖ్యమంత్రి రక్షణ కోసం హెలికాప్టర్లు కొంటె తప్పేమిటి?
### -డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం-జనసేన పార్టీలు సమన్వయానికి ఆదిలోనే హంసపాదు పడిందని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ అన్నారు.తాడేపల్లిగూడెంమండలంలోని పలు గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ అయినా, ఎప్పుడైనా ఎక్కడైనా సభ పెట్టుకోవచ్చునని, అయితే టీడీపీ-జనసేన ఉమ్మడి సభ నిర్వహణ ఏర్పాట్ల కోసం జనసేన నాదెండ్ల మనోహర్ పర్యటనలో తెలుగుదేశం నాయకులు ఎవరు కనిపించకపోవడం టిడిపి-జనసేన పార్టీల సమన్వయానికి ఆదిలోనే హంసపాదు పడినట్లు అయిందన్నారు. 2014లో టిడిపి-జనసేన-బిజెపి కలిసే ఉన్నాయని, కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నుంచి విభజన హామీలు సాధించడంలో టిడిపి-జనసేన పార్టీలు ఘోరంగా విఫలం అయ్యాయని విమర్శించారు. ముఖ్యమంత్రి భద్రత కోసం ప్రభుత్వం రెండు హెలికాప్టర్లు తీసుకుంటే, మీరు ఎందుకు ఉలిక్కి పడతారనిమంత్రికొట్టుప్రశ్నించారు. తెలుగుదేశం హయాంలో చంద్రబాబు సినీ దర్శకుడు రాజమౌళిని రాజధాని నిర్మాణం కోసం అంటూ సింగపూర్, మలేషియా, వంటి దేశాలు తిప్పడానికి కొన్ని వందల కోట్లు ప్రజాదానాన్ని వృధా చేశారనిమంత్రికొట్టు విరుచుకు పడ్డారు. 21ఎకరాలలోఆరులక్షల మందిని కుక్కేస్తారా అని ప్రశ్నించారు. తెలుగుదేశం-జనసేన పార్టీల మధ్య సమన్వయమే లేకుండా ఇక సభలు ఎలా నిర్వహిస్తారు అంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## రిజిస్ట్రేషన్ ప్రక్రియ పరిశీలించిన కమిషనర్



**నర్సాపురం, మేజర్‌న్యూస్ :**నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు' పథకం ద్వారా అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావుశుక్రవారం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణంలోని పేదలందరికీ ఇళ్ల స్థలాలను మంజూరు చేసింది. వాటినినుఇటీవల ప్రారంభించింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ తొందరగా పూర్తి చేయాలని అధికారుల నాదేశించారు. ఈకార్యక్రమంలో VRO. ప్రభాకర్,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో లోటుపాట్లు లేకుండా చూడాలి



**పోలవరం,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి పోలవరం మండలంలో పలు సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను అధికారులతో కలిసి పరిశీలించారు. జిల్లా ఎస్పీ అధికారులతో మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు ఉండాలి అని,పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడలని అధికారులకు పలు సూచనలు సలహాలు,ఆదేశాలు ఇచ్చారు. జిల్లా ఎస్పీ రాబోయే సార్వత్రిక ఎన్నికలు ఏలూరు జిల్లాలో సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలపై జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా శుక్రవారం పోలవరం మండలంలో జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఎస్పి తోపాటు గా పోలవరం డిఎస్పీ ఎన్ సురేష్ కుమార్ రెడ్డి, సిఐ జి మధు బాబు, ఎస్ఐ ఎస్.ఎస్.ఎస్.పవన్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్మశాన వాటిక నిర్మాణపనులు పరిశీలించిన ముదునూరి



**నరసాపురం,మేజర్‌న్యూస్:** స్థానిక14వ వార్డులో జరుగుతున్నస్మశాన వాటిక నిర్మాణ అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు శుక్రవారం పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలను పాటించి వేగవంతంగా పూర్తి చేయాలనీ అధికారులకు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకట రమణ మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావు, కౌన్సిల్ సభ్యులు .వంగా శ్రీకాంత్ కన్నా,గోరు సత్తిబాబు,కావాలి నాని, బర్రి శంకర్,సోమరాజు భారత్, మొకరాజు, ఎర్ర శ్రీనివాస్, వల్లభుని చంద్రశేఖర్, తదితరులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## సైనికుల్లా పనిచేసే జనసేనను గెలిపించాలి

### మాజీ మంత్రి కొత్తపల్లితో నాయకర్ భేటీ



**నరసాపురం,మేజర్‌న్యూస్:** పవన్ కళ్యాణ్ ఆశయాలు నెరవేరే సమయంవచ్చింది. అందరూ సైనికుల్లా పనిచేసే త్వరలో జరగబోయే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని ముందుకు తీసుకువెళ్లాలని మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. శుక్రవారం రాత్రి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బొమ్మిడి నాయకర్ కొత్తపల్లి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం సుబ్బారాయుడు జనసేనలో చేరబోతున్నట్లు ప్రకటించటంతో నాయకర్ మర్యాదపూర్వకంగా కలిసారు.

ఈ సందర్భంగా కొత్తపల్లి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సినిమా రంగాన్ని వదులుకొని ప్రజలకు సేవ చేయాలని మంచి ఉద్దేశంతో రాజకీయాలలోకి వచ్చారన్నారు. అందరం కలిసి రాబోయే ఎన్నికల్లో జనసేన గెలుపుకు కృషి చేయాలని ఆయన అన్నారు. జక్కం బాబ్జి, బందెల రవీంద్ర తదితరులు ఉన్నారు.

# వాలంటరీ వ్యవస్థ దేశానికే ఆదర్శం

### హెూం శాఖ మంత్రి తానేటి వనిత




**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** వాలంటీర్లు సేవా లు ఎనలేనివని రాష్ట్ర హెూం శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. శుక్రవారం మండలంలోని గొల్లగూడెం గ్రామంలో బొండాడ గార్డెన్స్ లో మండల అధ్యక్షులు బొండాడ మోహిని వెంకన్న బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన వాలంటరీలకు వందనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హెూం శాఖ మంత్రి తానేటి వనిత పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కరోనా సమయములో వాలంటీర్లు చేసిన సేవలను దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ ప్రశంసించక తప్పదన్నారు. వాలంటరీ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వాలంటరీ వ్యవస్థ పనితీరు రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రతి ప్రభుత్వ పథకాన్ని వాలంటరీ ద్వారా ప్రజలకు అందించడం చాలా అందించాల్సిన విషయమని ఆమె అన్నారు. వాలంటరీలకు వారు చేసిన సేవలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున సేవా మిత్రా, సేవారత్న, సేవా వజ్రం, వాలంటరీ పని విధానాన్ని బట్టి పురస్కారాలు అందించి సన్మాన కార్యక్రమాన్ని వనిత చేతుల మీదగా చేశారు. ఈ కార్యక్రమానికి మండల అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటరీలు, ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీగా పాల్గొన్నారు.

# ఉచిత మంచినీటి ట్యాంకర్‌ను అందించిన తపన చౌదరి

### నారాయణపురం పరిసర గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం



**ఉంగుటూరు, మేజర్‌న్యూస్:** ఉంగుటూరు మండలం నారాయణపురం గ్రామంతోపాటు సమీపంలోని కొల్లేరు గ్రామ ప్రజల త్రాగునీటి అవసరాలకు వినియోగించుకునేందుకు తపన ఫౌండేషన్ ద్వారా కొత్త మంచినీటి ట్యాంకర్ ను తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి చేతుల మీదుగా ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రం తపన ఫౌండేషన్ ద్వారా సుమారు మూడు లక్షల రూపాయలు విలువైన మంచినీటి ట్యాంకర్ ను గారపాటి సీతారామాంజనేయ చౌదరి నారాయణపురం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ సమాజానికి తన వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో 2008 నుండి తపన ఫౌండేషన్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఏలూరు జిల్లా వ్యాప్తంగా తపన ఫౌండేషన్ కు చెందిన 20కి పైగా మంచినీటి ట్యాంకర్లు ప్రజలకు సేవలందిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం సర్పంచ్ దిడ్ల అలకనంద శ్రీనివాస్ , బిజెపి ఉంగుటూరు నియోజకవర్గ కన్వీనర్ శరణాల మాలతీరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపాటి సత్యనారాయణ, అడపా శోభారాణి వంజరపు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పేరుతో జగన్ మరోసారి దగా మోసం -ఎమ్మెల్యే నిమ్మల

### పేదలు మహిళలకు జగన్ క్షమాపణ చెప్పాలి
### కొమ్ముచిక్కాలలొ ఎమ్మెల్యే రామానాయుడు పాదయాత్రకు అనూహ్య స్పందన



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** పేదప్రజలను ఇంటి నిర్మాణాలకు ఇచ్చిన పనికిరాని ముంపు స్థలాల రిజిస్ట్రేషన్ పేరుతో జగన్ మరోసారి దగా మోసం చేసేందుకు పాల్పడుతున్నాడని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తెలిపారు. పేద వర్గాలకు,మహిళలకు తీవ్ర అన్యాయం చేసిన సీఎం జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.పోడూరు మండలం కొమ్ముచిక్కాల గ్రామంలో 12వ రోజు శుక్రవారం మన పాలకొల్లు మన ఎమ్మెల్యే రామానాయుడు ఇంటింటి పాదయాత్రలో టిడిపి, జనసేన శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయనకు అడుగడుగునా నిరాజనాలు పలికారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ గత ఎన్నికల మ్యానిఫెస్టో లో ఏడాదికి ఐదు లక్షలు చొప్పున 25 లక్షల ఇళ్ల నిర్మాణాలను చేపడతామని చెప్పిన జగన్ - ఈ ఐదేళ్లలోనాలుగు లక్షల ఇళ్లను కూడా నిర్మించలేదన్నారు. జగన్ ప్రభుత్వం ఇచ్చిన ముంపు భూమిలో సరిహద్దు రాళ్లు కనిపించక స్థలం ఎక్కడుందో తెలియని పరిస్థితి ఉందని అలాంటి వాటికి రిజిస్ట్రేషన్ ఏ విధంగా చేయగలుగు తారని ఎమ్మెల్యే రామానాయుడు ప్రశ్నించారు. ఇళ్ల స్థలాల పేరుతో వైసీపీ నాయకులు 25 నుంచి 50 వేలు వరకు వసూలు చేశారని ఎమ్మెల్యే రామానాయుడు ఆరోపించారు.జగన్ ఒక్కసారి ఛాన్స్‌తో రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసాడని మరొక్క సారి అవకాశం ఇస్తే అన్ని వర్గాల ప్రజల జీవితాలు విచ్ఛిన్నమవుతాయన్నారు.

జగన్ దుర్మార్గపు పాలనకు అన్ని వర్గాల ప్రజలు చరమగీతం పాడాలని కోరారు. రాబోయే టిడిపి జనసేన ప్రజా ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణాలకు అనువైన స్థలాన్ని ఆయా గ్రామాల్లోనే ఇస్తామని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు.

## టిడిపి - జనసేన-బిజెపితో వైసీపీ ప్రభుత్వం కనుమరుగు


### - మాజీ మంత్రి పితాని సత్యనారాయణ



**పెనుమంట్ర,మేజర్ న్యూస్:** టిడిపి-జనసేన కూటమిలో బిజెపి చేరికతోవైసీపీ ప్రభుత్వం కనుమరుగవుతుందని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. మార్టేరు, శివరావుపేట,నెగ్గిపూడిలో ప్రజల వద్దకు పితాని ఎన్నికల ప్రచార పాదయాత్ర నిర్వహించారు. జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థి పితాని సత్యనారాయణ ఎన్నికల గుర్తు సైకిల్‌కు ఓట్లు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజల సొమ్ముతో జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లిలోనూ వైజాగ్‌లోను 2చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గ పరిశీలికులు రుద్రరాజు వెంకటరామరాజు, తెలుగు రైతు అధ్యక్షులు వెలగల బులిరామరెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ సానబోయిన గోపాలకృష్ణ, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు అనుమలశెట్టి రాంబాబు, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ముంతాజ్ బేగం ఆలీ, టిడిపి మండల అధ్యక్షులు కార్యదర్శులు తమనంపూడి శ్రీనివాసరెడ్డి, గూడూరి మురళీమోహన్,జనసేన మండల అధ్యక్షులు కార్యదర్శులు కోయా వెంకట కార్తీక్,వినుకొండ తేజ రామానాయుడు, తదితరులు పాల్గొన్నారు.


## ఓటు వేయడం పౌరుల భాధ్యత

### – జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ



భీమవరం,మేజర్‌న్యూస్ : స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు శ్రీవిజ్ఞానవేదిక, రెవెన్యూ శాఖ, అల్లూరి సీతారామరాజు యువజన సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓటుహక్కు వినియోగ ప్రచార బ్రోచర్ ను జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఓటు వేసే ముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించి సమర్థవంతమైన నాయకత్వానికి ఓటు వేసి అభివృద్ధి, సంక్షేమానికి బాటలు వెయ్యాలన్నారు. నెలరోజుల నుంచి భీమవరం పట్టణ, గ్రామీణ పాఠశాలలు, కళాశాలలు, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు తదితర ప్రదేశాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి, కరపత్రాలు పంపిణీ చేస్తున్నామని శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనరు చెరుకువాడ రంగసాయి,కంతేటి వెంకట రాజులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు.

### వాకర్స్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులుగా గాదిరాజు కృష్ణంరాజు



**పాలకోడేరు మేజర్ న్యూస్:**పాలకోడేరు గ్రామంలో వాకర్స్ క్లబ్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం స్థానిక శ్రీ షిరిడి సాయి బాబా మందిరంనందు గురువారం నాడు నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా 201 డిస్ట్రిక్ట్ గవర్నర్ వై.సత్యన్నారాయణ పాల్గొని నూతన కార్యవర్గాన్ని ప్రకటించి ప్రమాణ స్వీకారం చేయించారు అధ్యక్షులుగా గాదిరాజు కృష్ణంరాజు ( బాబు) కార్యదర్శిగా ఐ కే రాజు సహాయ కార్యదర్శిగా ప్రసాదరాజు ట్రెజెరీర్ ఎం బాలకృష్ణ వర్మ ఉప అధ్యక్షులుగా కే. కృష్ణ రాజు డైరెక్టర్ ఆళ్ళ నాగేశ్వరరావు ఎస్ సత్యన్నారాయణ జాలి వాకర్ ఏ రమణలచే ప్రమాణ స్వీకారం చేయించారుఈ కార్యక్రమంలో రీజనల్ కౌన్సిలర్ కే నరసింహంమూర్తి జిల్లా సెక్రెటరీ నాగేంద్ర ప్రసాద్ గుంటూరి రామరాజు జీ లక్ష్మణ రాజు తదితరులు పాల్గొన్నారు

సూర్య
పశ్చిమ గోదావరి
శనివారం
24 ఫిబ్రవరి 2024


## 2న గుంటూరులో జరిగే 'ప్రత్యామ్నాయ సంస్కృతి'ని జయప్రదం చేయండి



ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏలూరు నవసమాజ్ సొసైటీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన దళిత బహుజన నాయకుల సమావేశంలో నేతల రమేష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ, డాక్టర్ కత్తి పద్మారావు ఆధ్వర్యంలో గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో మార్చి 2వ తేదీన మధ్యాహ్నం 02 గంటలకు జరిగే ప్రత్యామ్నాయ సంస్కృతి మేళాలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యామ్నాయ సంస్కృతి మేళా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో భూపతి అప్పారావు,ఎలీజా రాజా,కొత్త పూర్ణ మల్లికార్జున్,అర్జున్‌వినాష్, జగ్గా బాలాజీ చిన్నారావ్, వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శిగా నియామించినందుకు కృతజ్ఞతలు



ఏలూరు,మేజర్‌న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శిగా తన నియామకానికి సహకరించిన మాజీ ఉపముఖ్యమంత్రి,ఏలూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు ,ఏలూరు శాసనసభ్యులు ఆళ్ల నాని,ఏలూరు పార్లమెంట్ వైసీపీ సమన్వయకర్త కారుమూరి సునీల్ కుమార్‌ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన కిలాడి దుర్గారావు. ఈ కార్యక్రమంలో మేయర్ షేక్ నూర్జహాన్ ,ఈడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్ నేరుసు చిరంజీవి, బీసీ నాయకులు లక్కోజు గోపి, ఈదుపల్లి రంగారావు, గొట్టాపు మోహన్ రావు, పెద్దింటి నిలకంఠేశ్వరరావు, మిరియాల వేంకటేశ్వరావు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం

### – రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



**భీమవరం,మేజర్‌న్యూస్ :** పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ గా పనిచేస్తున్న కామన నాగేశ్వరరావును లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం కామన నాగేశ్వరరావు పట్టణంలోని న్యాయవాదులతో కలిసి స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరిని గుర్తుంచుకొని తగినవిధంగావారినిపదవులతో సత్కరిస్తున్నారని అన్నారు. ముందుగా రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్,లీగల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామన నాగేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు బడుగు అశోక్ బాబు,నియోజకవర్గ అధ్యక్షులు పెటేటి పెద్దిరాజు,కంది కట్ల నాగరాజు, సాడె నాగరాజు, పొట్టి జోసఫ్ రాజు,జి.సుందర్ కుమార్, రొక్కాల సుబ్బయ్య, వింటకుర్తి నాగ మాధవి, సాన నాగబాబు, సప్పా గణేష్, బొలి శెట్టి నరేష్, ఎర్రగపాటి చిన్నారెడ్డి, కట్టా ప్రసాద్,వన్ టౌన్ జెసిఎస్ కన్వీనర్ నల్లం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ



పోలవరం,మేజర్‌న్యూస్ : పోలవరం మండలం ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి శుక్రవారం పట్టిసీమ మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టిసీమ మహాశివరాత్రి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పోలవరం సిఐ గుమ్మళ్ళ మధుబాబు, ఎస్ఐ పవన్ కుమార్,పోలీస్ సిబ్బంది ఆలయ ట్రష్టి జగన్నాథరావు,పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల్లో పకడ్బందీగా విధులు నిర్వహించాలి



ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ అడ్మిన్ జి.స్వరూప రాణి ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో జిల్లాలో ఉన్న డిఎస్పీలు, సిఐలు, ఇన్స్పెక్టర్‌లు,ఎస్ఐలు,స్టేషన్ రైటర్ లతో రానున్న సార్వత్రిక ఎన్నికలలో పోలీస్ సిబ్బంది నిర్వహించవలసిన ఉద్యోగ నిర్వహణలో చేయవలసిన, చేయకూడని పనులు గురించి అధికారులకు అవగాహన కల్పించారు. ఏలూరు జిల్లాలో పని చేస్తున్న పోలీసు అధికారులు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆదేశాలలో ఏలూరు,జంగారెడ్డి గూడెం, పోలవరం,నూజివీడు సబ్ డివిజన్ ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో పోలీసు అధికారులు పర్యటించి అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తలను పరిశీలించి,మౌళిక సదుపాయాలు గురించి తగిన చర్యలు తీసుకునే విధంగా అయా పోలింగ్ కేంద్రాలను తనిఖీలు నిర్వహించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.టి.సి డిఎస్పీ కె.ప్రభాకర రావు,జిల్లా న్యాయ సలహాదారులు కె.గోపాల కృష్ణ,డి.సి.అర్.బి ఇనస్పెక్టర్ ఎం.సుబ్బా రావు, ఎస్.బి సిబ్బంది డీఎస్పీలు సిఐ లు ఇన్స్పెక్టర్‌లు ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 3,4,5 తేదీలలో పల్స్ పోలియో కార్యక్రమం



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పల్స్ పోలియో కార్యక్రమాన్ని సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ సీఈఓ కెఎస్ఎస్ సుబ్బారావు తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ సీఈవో ఛాంబర్‌లో మార్చి 3,4,5 తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం ఏర్పాట్లపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో టాస్క్ ఫోర్స్ అధికారులతో జిల్లా పరిషత్ సీఈఓ కె.ఎస్. ఎస్ సుబ్బారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో జడ్పీ సీఈఓ సుబ్బారావు మాట్లాడుతూ2024 సంవత్సరం మార్చి3 తేదీ ఆదివారం చేపట్టనున్న పల్స్ పోలియో వ్యాక్సిన్ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను వివరించారు. 0-5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కల మందును వేయించాలని తెలిపారు. 175 మంది సూపర్‌వైజర్లను నియమించామన్నారు. ఆశా కార్యకర్తలతో కలిపి 7347 మంది వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో పాటు వీరికి అదనంగా అంగన్‌వాడీ, ఐకేపీ,డ్వాక్రా తదితరాలకు సంబంధించిన సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచినట్లు వివరించారు. అనంతరం పల్స్ పోలియో పోస్టర్స్ ను జిల్లా పరిషత్ సీఈవో కేఎస్ఎస్ సుబ్బారావు డిఐఓ డాక్టర్ నాగేశ్వరరావు సంబంధిత అధికారులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.నాగేశ్వరరావు, ప్రభుత్వం గుర్తించిన పల్స్ పోలియో టాస్క్ ఫోర్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిటి పెన్నిధి జగనన్న

### స్టీరింగ్ కమిటీ మాజీ సభ్యురాలు తిరివీధుల శారద





**కైకలూరు, మేజర్‌న్యూస్ :** కైకలూరు మండలం, ఆచవరం గ్రామ పంచాయతీ , ఆనందరావుపేట గ్రామంలో వైఎస్ఆర్సిపి ఉమ్మడి జిల్లా మాజీ స్టీరింగ్ కమిటీ సభ్యురాలు తిరువీధుల శారద ఆమె గడపగడపకు తిరిగి ప్రతి కుటుంబం పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత, గత ప్రభుత్వంలోని పరిస్థితులను గమనించాలని ప్రతి ఒక్కరిని కోరారు. అంతేకాకుండా ప్రతి మహిళ గత ఐదు సంవత్సరముల నుండి పురుషులతో సమానంగా ఆర్థికంగా, రాజకీయంగా గాని సమాన ప్రాతినిధ్యాన్ని పొందటం జగనన్న పరిపాలనలోనే సాధ్యమైందని గుర్తు చేశారు. జగనన్న ప్రవేశపెట్టిన ప్రతి పథకం ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీ వర్గాలను మరియు అగ్రకులాలలోని పేదవారి కోసమే దృష్టిలో పెట్టుకొని ఆయన అమలు చేయడం జరిగిందని తెలియజేశారు. జగనన్న పేదల కోసం పుట్టిన దేవుడిని ప్రతి ఒక్కరూ గుండెలో పెట్టుకొని రాబోయే ఎన్నికల్లో జగనన్నను సీఎం చేసుకుందామని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం శారద ఫౌండేషన్ ద్వారా గ్రామంలోని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేడి ఆహారాన్ని విద్యార్థులకు అందించండి

### జిల్లా వైద్య శాఖ అధికారిని ఎస్.శర్మిష్ఠ సూచన





**జీలుగుమిల్లి మేజర్‌న్యూస్:** విద్యార్థులకు నాణ్యమైన కూరగాయలతో వేడివేడిగా ఆహారం అందించాలని వసతి గృహం అధికారులను సిబ్బందిని జిల్లా వైద్యశాఖ అధికారిని ఎస్ శర్మిస్ట ఆదేశించారు. శుక్రవారం జీలుగుమిల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహం లోని పరిసరాలను వంటగదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివారం విద్యార్థులు తిన్న ఆహారం కలుషితం అవడం వలన వాంతులు విరోచనాలు అయ్యాయని అన్నారు. వంట సామాగ్రి శుభ్రంగా ఉంచుకొని తాజా కూరగాయలతో వండిన వేడివేడిగా ఆహారాన్ని విద్యార్థులకు పెట్టాలని సూచించారు. పని తగ్గుతదని ఉదయం చేసిన వంటలను రాత్రివేళ పెడితే విద్యార్థులు వ్యాధుల బారిన పడతారని అన్నారు.వసతి గృహంలో పరిసరాలు అపరిశుభ్రత గా ఉండడంతో సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం విద్యార్థులంతా ఆరోగ్యంగానే ఉన్నారని తెలిపారు. వీరుతో పాటు జీలుగుమిల్లి వైద్యాధికారిణి గాయత్రి, సిహెచ్ఓ. శ్రీనివాసరాజు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రూప్ - 2 పరీక్షలు పరిష్టంగా నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ ఆదేశం**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో ఏపీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్స్,ఇన్విజిలేటర్స్,రూట్ ఆఫీసర్స్, లైజాన్ ఆఫీసర్స్, అబ్జర్వ్ లతో సమన్వయ కమిటీ సమావేశం శుక్రవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ ఆదివారం జిల్లాలో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు 37 సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భీమవరం-21,నరసాపురం-3, తాడేపల్లి గూడెం-13 సెంటర్లును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఆబ్జెక్టివ్ విధానంలో ఆఫ్ లైన్ లో నిర్వహించనున్న పరీక్షలకు 14,546 మంది హాజరుకానున్నారని, ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పరీక్షలను నిర్వహణకు సమన్వయ అధికారిగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డిని నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు భీమవరం కె.శ్రీనివాసులు రాజు, తాడేపల్లిగూడెం కె.చెన్నయ్య, ఏపిపియస్సి సెక్షను అధికారి జె.జయంతి,ఏయస్ వోఏ.నాగ లక్ష్మి,జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకట రమణ,తదితరులు పాల్గొన్నారు.


# కక్షపూర్వకంగానే నాపై ఆరోపణలు

**– నిరుపిస్తే రాజీనామా చేస్తా : జాలిపూడి సర్పంచ్ వీధి నవ్య**

**ఏలూరు కార్పొరేషన్ ,మేజర్ న్యూస్:** సూర్య దినపత్రికలో శుక్రవారం ప్రచారింపబడ్డ వార్తకు జాలిపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ వీధి నవ్య స్పందించారు. ఆమె మాట్లాడుతూ నాపై కావాలనే ప్రతిపక్ష పార్టీ నాయకులు చేసిన ఆరోపణలని, నేను చేసే అభివృద్ధి తట్టుకోలేక నాపై ఇలాంటి అవాస్తవాలు ప్రచారిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. విశ్వకర్మ లబ్ధిదారుల రుణాలు పొందే విషయంలో నేను లబ్ధిదారుడు దగ్గర 500 డిమాండ్ చేశానంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని ఎటువంటి డబ్బులు డిమాండ్ చెయ్యలేదంటూ నేను డిమాండ్ చేసినట్టు ఆధారాలతో ఎవరైనా నిరూపిస్తే వెంటనే నా పదవికి రాజీనామా చేస్తానని ఆమె తెలిపారు. గ్రామపంచాయతీలో కొందరు చేసే ప్రతి అవినీతికి అడ్డు వస్తున్నాను అన్న కారణంతో నన్ను ఎదుర్కొనే ధైర్యం లేక అడ్డదారుల్లో ఏదోరకంగా నన్ను ఇబ్బంది పెట్టాలని ఆలోచనతో వాస్తవాలు లేని ప్రచారాలు చేస్తున్నారని వాళ్ల ప్రచారాలకు భయపడే వ్యక్తిని నేను కాదంటూ సర్పంచ్ మండిపడ్డారు.

పి.రమేష్ పీఎం విశ్వకర్మ లబ్ధిదారుడు జాలిపూడి గ్రామపంచాయతీ : జాలిపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ నవ్య పై వస్తున్న డబ్బులు డిమాండ్ చేశారన్న ఆరోపణలో ఎటువంటి నిజం లేదు. పీఎం విశ్వకర్మ రుణాలు పొందిన వారిలో నేను ఒకడిని నా దగ్గర ఎటువంటి డబ్బులు డిమాండ్ చేయలేదు అవాస్తవాలను నమ్మవద్దు అన్నారు.వై అంజలి విశ్వకర్మ లబ్ధిరాలు జాలిపూడి గ్రామపంచాయతీ :మాకు ప్రభుత్వం నుండి ఏ పథకం వచ్చినా జాలిపూడి సర్పంచ్ వీధి నవ్య సానుకూలంగానే స్పందిస్తూ ఉంటుంది. గ్రామంలో ఎటువంటి సమస్య వచ్చినా సర్పంచ్ వెంటనే స్పందిస్తూ ఉంటారు. పీఎం విశ్వకర్మ రుణాలు పొందిన వారి దగ్గర నుండి సర్పంచ్ ఎటువంటి డబ్బులు డిమాండ్ చేయలేదు.

# నాయి బ్రాహ్మణ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే డిఎన్ఆర్



**కైకలూరు, మేజర్‌న్యూస్:** శాసన సభ్యులు దూలం నాగేశ్వరావు ఈ రోజు కైకలూరులోని బస్ స్టాండ్ ఎదురుగా నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ముందుగా నాయిబ్రాహ్మణ సంఘం వారు ఎమ్మెల్యే డిఎన్ఆర్ కి పూల మాలతో, హారతులతో అపూర్వ స్వాగతం పలికి ఆహ్వానించారు. గత ప్రభుత్వాలలో మాకు ఎవ్వరు చెయ్యని విధంగా మాకు ప్రత్యేక మైన గుర్తింపు నిచ్చి మాకు ఆలయాలలో ధర్మకర్త మండలి లో ప్రత్యేకమైన స్థానం కలిపించారాని, అలాగే మా నాయిబ్రాహ్మణ వృత్తుల వారికి జగన్ సహాయంతో మాకు 10 వేల రూపాయలను వైస్సార్ చేదోడు పథకం ద్వారా అందించారాని మరి ముఖ్యంగా మాలో ఇల్లు లేని పేదవారికి ప్రతి ఒక్కరికి స్థలం కేటాయించారని మాకు ఇన్ని విధాలుగా సేవలు అందించే మిమ్మల్ని సత్కరించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే డిఎన్ఆర్ మాట్లాడుతూ పేదల కోసమే ఆయన జీవితం పేదరికాని తరిమి ప్రతి ఒక్కరు ఉన్నతంగా బ్రతకాలి అనేదే జగన్ ఆశయం, ఈ సమాజంలో ఉన్నటువంటి అణగారిన వర్గాలు పైకి రావాలంటే వారి బిడ్డలు ఉన్నతమైన చదువుతోనే సహకారం అవుతుందని విద్యా విధానంలోనే పెను మార్పులు చేస్తూ సేవలు అందించడమే కాక బిడ్డలు ఆరోగ్యంగా ఉండడానికి గోరుముద్ద , మరింత ఆకర్షనీయంగా ఉండడానికి పిల్లలకు విద్యా కానుక కిట్లు అందించి, అమ్మకు ఆసరాగా అమ్మవడి అందించి, 45 సంవత్సరము దాటిన ప్రతి మహిళలకు వైయస్సార్ చేయూత, 60 సంవత్సరాల దాటిన వృద్ధులకు పెన్షన్ కానుక ఈ విధంగా అన్ని రకాల గా పేదలకు సేవలు అందిస్తూ పేదల కోసమే పోరాడుతున్న జగన్ ని మీరందరూ ఆశీర్వదించాలని, అలాగే మీ యొక్క ఓటును శాసనసభ అభ్యర్థిగా నాకు, పార్లమెంట్ అభ్యర్థి గా సునీల్ కి వేసి ఆశీర్వదించాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, ఎంపీటీసీ సభ్యురాలు బోడిచర్ల స్వాతి, అబ్దుల్ హమీద్, దండే పుష్పలత రవి ప్రకాష్, కన్నా రమేష్, నిమ్మల సాయి, కూనవరపు సతీష్, కుమ్మరిగుంట మదన్, వైస్సార్ బాషా, సంఘ సభ్యులు పోతునూరి శరత్, పోతునూరి పవన్, మరియు సంఘ పెద్దలు, సంఘ సభ్యులు, పాల్గొన్నారు.

# ఆసరా నాలుగో విడత చెక్కుల అందజేత



పాలకొల్లు, మేజర్‌న్యూస్: స్థానిక అడబాల గార్డెన్స్‌లో వైయస్సార్ ఆసరా 4వ విడత కార్యక్రమం నిర్వహించారు,ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్‌విప్ నర్సాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద్ రాజు పాల్గొన్నారు, తొలుత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు,డ్వాక్రా గ్రూపులకు చెక్కులను అందజేశారు, ఈ సందర్భంగా ముదునూరి ప్రసాద్ రాజు మాట్లాడుతూ నేడు మన ప్రభుత్వంలో వైయస్ఆర్ ఆసరా పథకం చివరి విడత నగదును పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమచేసి, వారికిచ్చిన మాటను నిలబెట్టుకున్నాం. నేటితో కలిపి ఈ పథకం ద్వారా ఒక పాలకొల్లు నియోజకవర్గానికి సుమారు 163 కోట్ల రూపాయలును అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేశామని అన్నారు, పాలకొల్లు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు మాట్లాడుతూ ప్రతి కుటుంబం లోనూ ఆధునిక భారతీయ మహిళ ఆవిర్భవించాలనే లక్ష్యంతో మన ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా మహిళా సాధికారత, మహిళా సంక్షేమం కోసం అర్హతే ప్రామాణికంగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ప్రతి పథకాన్ని అమలు చేస్తోందని ఆయన అన్నారు, నర్సాపురం పార్లమెంటు అభ్యర్థి గూడూరు ఉమాబాల మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నవరత్నాలు కాకుండా అనేక సంక్షేమ పథకాలు, మహిళల పేరు మీద ఇవ్వడంఆయనకేసాటినిఅన్నారు,ఈ కార్యక్రమం లో ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లం ఆనంద ప్రకాష్, మద్ద చంద్రకళ, నడపన గోవిందరాజులు నాయుడు, పట్టణ అధ్యక్షులు చందక సత్తిబాబు, ఏంసి చైర్మన్ చాలా దేవి, విప్పర్తి ప్రభాకర్ , పొత్తూరి బుచ్చిరాజు, పెదపాటి పెద్దిరాజు, చిలువూరి కుమార దత్తాత్రేయ వర్మ, తదితరులు పాల్గొన్నారు, కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండలం పట్టణం గ్రామ నాయకులు మహిళా నాయకులు సోషల్ మీడియా కన్వీనర్లు వివిధ హొదాల్లో కలిగిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఓటర్ల దరఖాస్తుల పరిశీలన వేగవంతం

**– బూత్ లెవల్ అవగాహన గ్రూపులు ఏర్పాటుచేయాలి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :**జిల్లాలో ఓటర్ల నమోదుకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఏలూరు జిల్లా ఓటర్ల జాబితాలోని అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ లోని గౌతమి సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇన్‌ఛార్జి జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి,కలెక్టరేట్ ఏవో కె.కాశీ విశ్వేశ్వరరావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు దేవరపల్లి రత్నబాబు(బిఎస్పీ)నెరుసునెలరాజ(బిజెపి),పి.ఆదిశేషు(సిపిఎం),ఎస్ .బాబూ ప్రసాద్(కాంగ్రేస్), ఎం.ధశరధకుమార్ (ఆమ్ ఆద్మీ),పాలి ప్రసాద్(టిడిపి),కలవకొల్లు సాంబ(వైఎస్ఆర్ సిపి) తదితరులు హాజరయ్యారు. ఇటీవల విడుదల చేసిన తుది ఓటర్ల జాబితాపై రాజకీయ పక్షాల పరిశీలనపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఫారం-7 కు సంబంధించిన ధరఖాస్తులను డిప్యూటీ కలెక్టర్ స్థాయిలోని 3 బృందాలు పరిశీలన చేస్తున్నాయన్నారు. వారి పరిశీలన అనంతరం తమకు వచ్చే దరఖాస్తులను పరిశీలించి నియోజకవర్గ పరిధిలో పారం-7 కి దరఖాస్తులు 0.1 శాతం కన్నా ఎక్కువ వస్తే ఆ ఓట్లను పరిశీలించేందుకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి సమర్పించే ప్రక్రియ జరుగుతుందన్నారు.

## 2 నెలల్లో పేదల జీవితాల్లో వెలుగులు : బడేటి చంటి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రానున్న 2 నెలల్లో పేదల జీవితాల్లో వెలుగులు వస్తాయని,టిడిపి-జనసేన ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సంక్షేమ రాజ్యాన్ని అందిస్తుందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ బడేటి చంటి భరోసా ఇచ్చారు. ఏలూరు 21వ డివిజన్ శాంతి నగర్ 7వ రోడ్డులో శుక్రవారం నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్రలో పాల్గొన్న ఆయన ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్ళీ జనాల్ని మభ్యపెట్టి అధికారంలోకి రావాలని సీఎం జగన్ ప్రయత్నిస్తున్నారని,ఆ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్న వాస్తవాన్ని ఆయన గుర్తించాలన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని,టిడిపి - జనసేన ప్రభుత్వం రాకకోసం ప్రజలు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఎం.ఆర్ నాగేశ్వరావు,డివిజన్ ఇంచార్జ్ అట్లూరి రామక్రిష్ణ, కేటినేడిభాస్కరావు,కరల కిషోర్, వై.హెచ్.ఎస్.శ్రీనివాస్, వంకినేని బాబురావు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెస్ట్ కుక్కిలేరు పనులు ప్రారంభించాలి - సిపిఎం



**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్:**వేములదీవి-పడమర గ్రామంలో ఆక్రమణకు గురై పూడిపోయిన వెస్ట్ కుక్కిలేరు మైనర్ డ్రైన్ తవ్వకం పనులను చేపట్టాలని సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కవురు పెద్దిరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ గ్రామ రైతులు శుక్రవారం గ్రామ సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ డ్రైన్ పూడి పోవడం వల్ల మురుగు నీరు బయటకు పోయే మార్గంలేదని అన్నారు. ఇప్పటికే పంటకు గిట్టుబాటు ధరలేకపోవడం, ప్రభుత్వ సబ్సిడీలు తగ్గింపుతో పెట్టుబడులు పెరిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మురుగు కాలువలు అస్తవ్యస్తంగా ఉండడంతో వ్యవసాయ సేద్యం మరింత సంక్లిష్టంగా మారిందని అన్నారు. కాపులకొడప నుండి గొందిమూల వరకు గల వెస్టు కుక్కిలేరు మైనర్ మురుగుకాలవ తవ్వకం పనులు చేపట్టి రైతులకు మేలు చేయాలని కోరారు. అనంతరం సచివాలయం కార్యదర్శి కె.శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో రైతులు తుమ్మాసత్యనారాయణ,పరసా నరసింహ స్వామి,బొక్కా సత్యనారాయణ,బొక్కా ఆంజనేయులు, తుమ్మా సూర్యారావు,కవురు సత్యనారాయణ,కవురు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.